# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 20 మే 2025


## ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

చిన్నమండెం, మే 19 ప్రబాతవార్త :



మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీంతో ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. జిల్లాలోని అధికారులందరూ బాధితుల సమస్యలను సీరియస్‌గా తీసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. వర్షం వస్తున్నప్పటికీ అర్జీదారులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజాదర్బార్ కార్యక్రమానికి వచ్చి మంత్రివర్యులకు అర్జీలు సమర్పించారు. అనంతరం మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు వినతులు

రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త

వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజంపేట కార్యానికి ప్రజలు సోమవారం తరలివచ్చారు. సబ్ కలెక్టర్ లేకపోవడంతో కార్యాలయ పరిపాలన అధికారి శేషయ్య ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత తాసిల్దారులకు ఆయన ఎండార్స్మెంట్ పంపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, పలువురు మహిళలు తమ సమస్యలు పరిశీలించాలని వినతులుఅందజేశారు. ప్రజా సమస్య పరిష్కా వేదికకు 18 వినతులు వచ్చినట్లు సబ్ కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.



# వాగ్దానాలు కేవలం మాటలే కాదు, ప్రగతికి ప్రతిరూపం







కడప మే 19 ప్రభాతవార్త :

నగరంలోని యర్రముక్కపల్లి వద్ద సి.పి. బ్రౌన్ గ్రంథాలయం మరియు భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత చేతుల మీదుగా శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, పోలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైబ్రరీలోని పుస్తకాలు, లూయా లీప్, మెల్ల ప్రభ గారి తలపత్ర గ్రంథాలను పరిశీలించారు. లైబ్రరీ నిర్వహణ, భాషా పరిశోధన కేంద్రం సౌకర్యాలు, పుస్తకాల రక్షణ, విద్యార్థులకు అందించాల్సి న సదుపాయాలపై అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించారు. విద్యార్థులకు, పాఠకులకు మెరుగైన వసతులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, లైబ్రరీ కమిటీ సభ్యులు, భాషా పరిశోధన కేంద్ర ప్రతినిధులు పాల్గొని, కేంద్ర అభివృద్ధిపై తమ సూచనలు తెలిపారు.

## పాలకొండ్రాయుడు వర్ధంతికి హాజరైన ప్రముఖులు




రాయచోటి అర్బన్ మార్చి 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు వర్ధంతి కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరైనారు ఆయన వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం రాయచోటిలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఆయన కుమారులు సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రసాద్ బాబులు ఘనంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి, మాజీ మంత్రి సి రామచంద్రయ్య మాజీ ఎమ్మెల్యేలు గడికోట ద్వారకనాథరెడ్డి మోహన్ రెడ్డి టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు తదితర నేతలు వర్ధంతి నివాళులు అర్పించారు వీరితోపాటు రాయచోటి నియోజకవర్గం తో పాటు పలు ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు సుగవాసి అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# త్రివర్ణ పతాకాలతో నిండిన ప్రధాన రోడ్లు

పులివెందులలో తిరంగా ర్యాలీ విజయవంతం... పాల్గొన్న కూటమి నేతలు, వివిధ సంఘాల నేతలు

అమరజీవి మురళి నాయకులకు ఘన నివాళులు... భారీ ఎత్తున పాల్గొన్న, ముస్లింలు, మహిళలు, చిన్నారులు




తిరంగ యాత్రలో పాల్గొన్న కూటమి నేతలు,వివిధ సంఘ నాయకులు



మేము సైతం అంటూ పాల్గొన్న చిన్నారులు మహిళల

పులివెందుల,మే19,ప్రభాత వార్త:

పులివెందల పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ త్రివర్ణ పతాకాలతో నిండి పోయింది. పులివెందుల మున్సిపాలిటీ నందు"ఆపరేషన్ సిందూర్" విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ నుండి పూల అంగళ్ల సర్కిల్ " వరకు కూటమి నాయకులు, హిందూ ఐక్య వేదిక , ఆర్యవైశ్య తదితర వివిధ సంఘాల నాయకులు ,వివిధ పార్టీల కార్యకర్తలతో కలిసి తిరంగా యాత్ర జరిగింది. టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మారెడ్డి లతా రెడ్డి ,భాజపా జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి తదితర కూటమి నేతలు, వివిధ సంఘ నేతలు, ముస్లింలు సైతం త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకొని ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత త్రివిధ దళాలకు అభినందనలు తెలుపుతూ, వారి పోరాట పటిమకు, సేవలకు సంఘీభావంగా తిరంగా యాత్ర(ర్యాలీ)లో పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పూలంగల సర్కిల్ వరకు భరత మాత నినాదాలతో మారుమోగిపోయింది. పూలంగల సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారంగా నిలబడి పాకిస్థాన్ పై శౌర పరాక్రమాలు ప్రదర్శించిన సైనికుల ప్రతిభని కొనియాడారు. ఉగ్రవాదం పై ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అలుపెరగని పోరాటం చేస్తోంది అన్నారు. నేడు ఈ తిరంగా యాత్రకు భారీగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడం ఆనందంగా ఉందని నేతలు కొనియాడారు. పాకిస్తాన్ తో యుద్ధం చేస్తూ అమరుడైన మురళి నాయక్ కు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలతో కస్తూరి విశ్వనాథ రాయుడు

రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత కస్తూరి విశ్వనాథ నాయుడు సోమవారం మహానాడు ఏర్పాట్లను పరిశీలించారు. మహానాడు జరుగుతున్న చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం పొలాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. నియోజవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని ఈ సందర్భంగా విశ్వనాథ నాయుడుకు మంత్రి రామానాయుడు సూచించారు. జన సమీకరణలో ముందు ఉంటామని మంత్రికి ఆయన హామీ ఇచ్చారు. కస్తూరి వెంట పార్టీ నాయకులు విశ్వేశ్వర్ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే ఏదైనా సాధించుకోవచ్చు

నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,

మైదుకూరు, మే 19, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరులో మినీ మహానాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, దువ్వూరు, చాపాడు, కాజీపేట మండలాల నుండి పెద్ద ఎత్తున హాజరైన టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మహానాడుకు ముందు మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీ అలాగే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారి మినీ మహానాడు జరుగడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో మహానాడు రాష్ట్రంలో అనేక చోట్ల జరిగాయి కాని ఈ సంవత్సరం మహానాడు మన కడప జిల్లాలో జరగడం అదృష్టంగా భావించాలి. జిల్లాలో మహానాడు నిర్వహించడం వల్ల జిల్లా, నియోజకవర్గాలు అభివృద్ధికి దోహదపడతాయని. మహానాడు సందర్భంగా మైదుకూరులో ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని 28వ తారీకున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహా విష్కరణ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు. మైదుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో స్మశానాలు, విద్య, వ్యవసాయ, తాగు సాగు నీటి రంగాలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాజోలు ఆనకట్ట నిర్మాణానికి ఇబ్బందులు ఉండడంతో అలగనూరు ప్రాజెక్టును 36 కోట్లు తో అభివృద్ధి చేసి కె.సి కెనాల్ తెలుగు గంగ కాలువలకు నీటిని అందిస్తామని వివరించారు. ఈనెల 27,28,29 తారీకులలో కడపలో జరిగే మహానాడుకు నియోజకవర్గం నుంచి 30 వేల మంది పైగా హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పట్టుదల ఉంటే ఏదైనా సాధించడానికి సాధ్య మవుతుందని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కొన్ని ఉదాహరణ ప్రజలకు వివరిస్తూ భరోసా కల్పించారు.






# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో పర్యటన



సిద్దేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట లో జగన్మోహన్ రాజు



శేషన్నగారిపల్లెలో ప్రజలతో మమేకమైన టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు

రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త

గ్రామాల్లో పర్యటించడం ద్వారా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అందుకనే గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చెమ్మట్టి జగన్మోహన్రాజు అన్నారు. సోమవారం మండలంలోని శేషన్నగారి పల్లెలో పర్యటించారు. శ్రీ పోతు కొండ సిద్దేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానికంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్యనాయుడు, మాజీ అధ్యక్షుడు బాపనయ్యనాయుడు , కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, నాగినేని నాగేశ్వరావు, ఆలయ గ్రామ కమిటీ నేతలు, గ్రామంలో యువత పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో మహానాడు ను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపు

ప్రొద్దుటూరు మే 19 ప్రభాతవార్త

పట్టణంలో నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నందమూరి అభిమానులు తరలి రావాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 1982 స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి, 1983 సంవత్సరంలో ఎన్నికలలో పోటీ చేసి తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని, ఈ నేపథ్యంలో 1983 సంవత్సరం నుండి ప్రతి ఏడాది తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ప్రకారం మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ ఏడాది కడప లో ఏర్పాటు చేస్తున్న మహానాడు బహిరంగ సభ 27,28,29 మూడు రోజుల పాటు నిర్వహించనున్నారని తెలిపారు. కాగా నేడు ప్రొద్దుటూరులో మినీ మహానాడు జమ్మలమడుగు బైపాస్ రోడ్డులోని భారత్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ నియోజకవర్గ మహానాడు ను కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి సుధాకర్ రెడ్డి టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక

ప్రొద్దుటూరు మే 19 ప్రభాతవార్త

భారీ బందోబస్తు మధ్య గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికలో వైసిపి అభ్యర్థి బీరం రాఘవేంద్రారెడ్డి ఉప సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. గతమార్చి 27న ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉప సర్పంచులు, జడ్పీ చైర్మన్ తదితర పదవుల భర్తీ కోసం ఎన్నికలు నిర్వహించగా, మండలంలోని గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ పదవి కోసం కేవలం 6 మంది సభ్యులే వున్న టిడిపి బరిలో నిలవడం, సంఖ్యా బలం వున్న వైసీపీ వార్డు మెంబర్లపై పోలీసుల సమక్షంలోనే దాడి, నకిలీ వార్డు మెంబర్లతో కోరమ్, అక్కడ వార్డు మెంబర్లను గుర్తించే విధిలో వున్న సచివాలయ ఉద్యోగి నకిలీ వార్డు మెంబర్లను గుర్తించడంతో తొలి రోజు వాయిదా పడిన నేపథ్యంలో రెండవ రోజు టిడిపి వార్డు మెంబర్ల పరస్పర దూషణలు, మినిట్స్ బుక్ చించివేత, ఎన్నికల అధికారి అస్వస్థతకు గురి కావడం వంటి పరిణామాలతో 2 సార్లు వాయిదా పడిన గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక ఈనెల 19న సోమవారం ఎట్టకేలకు పూర్తయింది. అందరూ అనుకున్నట్లు గానే 13 మంది తో పాటు టిడిపిలోకి వెళ్లిన ఎనిమిదో వార్డు సభ్యులు గాయత్రి వైసీపీకే మద్దతు తెలపడంతో సభ్యుల మెజారిటీ వున్న వైసీపీ కే పీఠం దక్కింది. కాగా ఎన్నిక నేపథ్యంలో గోపవరం పంచాయతీ కార్యాలయం వద్ద పోలీసుల భారీ బందోబస్తు డీఎస్పీ పూతి భావన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ ఎన్నికను 11 గంటలకు ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి నిర్వహించారు. గోపవరం పంచాయతీకి 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలన్నీ బంద్ చేసి, 144 సెక్షన్ విధించారు. ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా టిడిపి సభ్యులు గైర్హా జరు కావడంతో కోరమ్, మెజారిటీ వుండటంతో ఎన్నికల అధికారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీరం రాఘవేంద్రారెడ్డిని ఉపసర్పంచిగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు అధికారులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 2025, 26 కరీఫ్ సాగుపై యాక్షన్ ప్లాన్

చిన్నమండెం మే 19 ప్రభాతవార్త:



ప్రకృతి వ్యవసాయం ద్వారా కరీఫ్ 2025, 26 సంవత్సరం లో మండలంలో సాగుచేయుటకు యాక్షన్‌ప్లాన్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నమండెం యూనిట్ లోని చిన్నమండెం గ్రామ సంఘం 2 నందు గ్రామ స్థాయిలో క్యాంపెనింగ్ చేసి యాక్షన్ ప్లాన్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామసభను ఏర్పాటు చేసి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం రెడ్డమ్మ సిసి రెడ్డన్న విఓఏ హీన, విఏఏ మహర్షి, ఎంటిఎల్ చందు రెడ్డి ఎంటిఎస్ పద్మావతి(మార్కెట్) శ్రీనివాసులు డిజిటల్ గంగాధర్, ఐసీఆర్పీఎస్ అక్కయ్య, బృందం మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# పెనగలూరు మండల కమిటీ నియమకం

పెనగలూరు మే 20 ప్రభాతవార్త



పెనగలూరు ప్రెస్ క్లబ్ నందు మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరుగింది. కమిటీలో అన్నివర్గాలకు, సామాజిక సమీకరణలు దృష్టిలో ఉంచుకుని, జిల్లా పార్టీ ఆదేశానుసారం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ప్రత్యేక పరిశీలకులుగా గౌరవ పిండిబోయిన కృష్ణ యాదవ్ రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ గద్దం చంగల్ రాజు సభ్యులందరికీ నిమ్మక పత్రాలు అందజేశారు. మండల అధ్యక్షుడు కోనేటి రెడ్డి కృష్ణ రాయల మాట్లాడుతూ పార్టీ బలోపేతం విషియంలో అన్నమయ్య జిల్లాలో పెనగలూరును అగ్రస్థానంలో నిలపాలని తగు సూచనలు చేశారు. అనంతరం పెనగలూరు మండల సీనియర్ నాయకుల తోట నాగేశ్వరావు, బిజెపి నాయకులు పార్టీ సిద్దాంతం, సంస్థాపక సమస్త గురించి విలసంపుగా వివరించారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. మండల ఉపాధ్యక్షులుగా సోమేశుల చంద్రమోహన్, కోడూరు పెంచల సాయి, కోనేటి శ్రీనివాసులు, చెవ్వు వెంకటరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శులుగా మోహన్ యాదవ్, తిప్పన వెంకటరమణ కార్యదర్శులుగా చాపల తిరుపాల్, ఆరిఫ్ కాజా మొయినుద్దీన్, కమ్మయ్యగారి శివప్రసాద్. మండల కోశాధికారిగా ఇనుగోలు నవీన్ కుమార్‌ని నియమించడం జరిగింది. చివరిగా మండల అధ్యక్షులు కోనేటి రెడ్డి కృష్ణ రాయల్ కొత్తగా నియమితులైన పదాధికారులకు, సీనియర్ నాయకులకు, బిజెపి శ్రేణులకు, మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా చూడండి

మదనపల్లి మే 19 ప్రభాతవార్త



పట్టణంలో ఎక్కడా గాని మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ భాష సూచించారు. సోమవారం బెంగళూరు బస్టాండులో నిలువ ఉన్న మురుగునీటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండులో మురుగునీటి కాలువలు బ్లాక్ కావడం వల్లే మురిగి నీరు అంతా రోడ్లపైకి వచ్చిందన్నారు. బ్లాక్ అయిన కాలవలును జెసిబితో తొలగించి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపై నిలువు ఉండ కుండ చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఈ శ్రావణి ఏఈ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గంలో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మదనపల్లి మే 19 ప్రభాతవార్త



టమాటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కే భాష డిమాండ్ చేశారు. ప్రాసెసింగ్, పల్ప్ యూనిట్లు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల మావేశంలో మాట్లాడుతూ టొమోటో పంట ను పెద్ద ఎత్తున ప్రభుత్వ, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు సాగు చేయడం వలన చిన్న సన్నకారు టొమోటో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, అప్పులు ఊబిలో చిక్కుకొని రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల నుంచి రైతులు గట్టెక్కడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు అన్నదాత కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయని దేశానికి వెన్నెముకైన రైతన్న సంతోషంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి నేడు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు కష్టాలలో ఉంటే స్పందించకపోవడం బాధాకరం అన్నారు. అన్నదాత కన్నీరు ప్రభుత్వానికి సమాజానికి మంచిది కాదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల దయనీయ పరిస్థితిపై స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# మారెమ్మ జాతరకు భక్తులు తరలి రావాలి

రామసముద్రం. మే 19 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం బుధవారం వైభవంగా నిర్వహించే మారేమ్మ జాతరకు భక్తులు ప్రజలు రావాలని గ్రామ పెద్దలు,గ్రామస్తులు, ఆలయ పూజారుల వంశీయులు తెలిపారు. ఆలయం నుండి గ్రామం వరకు విద్యుత్ దీపాలంకరణ పచ్చని తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. మంగళవారంఅమ్మ వారికి బోనాలు దీలు మోయడం జరుగుతుందన్నారు. రెండు రోజులుపాటు అమ్మ వారి జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,గ్రామస్తులు, ఆలయ పూజారులు తెలిపారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి మారేమ్మతల్లి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ పెద్దలు గ్రామస్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. సోమవారం ఉదయం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జనుము, విత్తనములు రైతులకు పంపిణీ

సిద్ధవటం మే 19 ప్రభాతవార్త



మండలంలోని మాచుపల్లి రైతు సేవ కేంద్రాన్ని సోమవారం వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు ఆకస్మిక చేపట్టి పలు రికార్డులు పరిశీలించారు ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జనుము విత్తనములు కొరకై నమోదు చేసుకున్న రైతులకు మంగళవారం నుండి విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు అన్నదాత సుఖీభవ రైతుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేశారు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆకు కూరల పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జ్యోతి, చిన్నక్క భాగ్యలక్ష్మి, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ దరిద్దాం ప్రాణాలు కాపాడుదాం

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు

సిద్ధవటం మే 19 ప్రభాతవార్త



మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మీ ప్రాణాలు కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎవరైనా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని కావున ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ముగిసిన పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

ఎడ్యుకేషన్ మే 19 ప్రభాతవార్త:

పదవ తరగతి అడ్వాన్సుడు సప్లమేనటరీ పరీక్షలు మే2025 కు సంబంధించి నుండి 19 కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించారు జిల్లాలో మొత్తంగా 28 సెంటర్స్ లలో ప్రైవేట్ అబ్యార్థులకు 956 మందికి గాను 721 మంది హాజరు అయ్యారు. అందులో 235 మంది గైర్హాజరు అయ్యారు. జిల్లాలో 4 మంది ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలు 11 సెంటర్లను మరియు కడప నందు జిల్లా విద్యాశాఖాధికారి ద్పీ.యస్. షంషుద్దీన్ సెంటర్స్ మొత్తం 14 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా నందు ప్రశాంత వారతవరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ద్పీ.యస్. షంషుద్దీన్ తెలిపారు.

# మినీ మహానాడును జయప్రదం చెయ్యండి

మదనపల్లి మే 19 ప్రభాతవార్త



మదనపల్లిలో ఈ నెల 22న జరిగే మినీ మహానాడును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27 28 29 న కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి సంబంధించి ముందస్తుగా మదనపల్లెలో మినీ మహానాడు జరుగుతుందన్నారు.అంతేకాకుండా ముందస్తు మదనపల్లిలో మినీ మహానాడు ఎమ్మెల్యే నివాసం ప్రజా వేదికలో నిర్వహించడం జరుగుతుంది ఉన్నారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని మినీ మహానాడు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెల విద్యాసాగర్, పార్లమెంటరీ అదికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, నాయకులు సుధాకర్,నవీన్ చౌదరి, శశి కుమార్ జెసిబి వేణు మధు తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ రవిని కలిసిన యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు

పులివెందుల, మే 19, ప్రభాతవార్త:

నియోజకవర్గం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం ప్రాజక్ట్ సంబంధించిన టెయిలింగ్ పాండ్ వల్ల జరిగే అనర్థాల గురించి యురేనియం ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని కలిసి వివరించారు.ఈ టైలింగ్ పాండ్ వల్ల పచ్చని పంటలు పూర్తి స్థాయిలో దెబ్బ తింటు న్నాయని అలాగే నీరు కలుషితమై త్రాగునీరు, సాగు నీరు పూర్తి స్థాయిలో కలుషిత మవున్నాయని నష్టపరిహారం ఇప్పించాలి అని ,మా భూములు కూడా తీసుకోని మాకు ఉద్యోగాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చుట్టు పక్కల గ్రామంలోని ప్రజలను కాపాడ వలసిందిగా బీటెక్ రవిని యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు కోరారు. యురేనియం ప్రాంత గ్రామ ప్రజల కోరిక మేరకు రేపు ఉదయం టైలింగ్ పాండ్ ను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని మీకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.



టెయిలింగ్ పాండ్ సమస్యలు బీటెక్ రవి కి వివరిస్తున్న దృశ్యం

# వార్తకు స్పందన

పెద్దమండెం మే 19 ప్రభాత వార్త



మండలంలో డ్రైనేజీ కాలువలు ఉబికి పరవాయిస్తున్న మురుగు నీటిని వార్తకు స్పందించిన అధికారులు సోమవారం బస్టాండ్ కూడాలిలో డ్రైనేజీ కాలువను శుభ్రపరిచి అందులో బ్లీచింగ్ చెల్లారు అనంతరం కాలవను పూర్తిస్థాయిలో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని ఎలాంటి సమస్య ఉండదని కార్యదర్శి సుబ్రహ్మణ్యం అన్నారు గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నాయని వాటికి నివారణకు పాగింగ్ చేయాలని కోరారు అలాగే చికెన్ సెంటర్ వ్యర్థాలను కూడా గ్రామానికి సమీపంలో వేయకుండా చూడాలని ఇప్పటికే పలు మార్లు చెప్పిన ప్రయోజనం లేదని గ్రామస్తులు తెలిపారు వీటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి పరిసరాలను పరిశ్రమంగా ఉంచి ప్రజలకు ఎలాంటి అనారోగ్యాలు బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మీదేనని అన్నారు

# శివోహం సేవలు ప్రశంసనీయం

ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త :



శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయమని అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ కరస్పాండెంట్ కాశీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ, శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాశీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు గత 3 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యానారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా కోటాలో 421 పోస్టులు సంతోషకరం

కడప కార్పొరేషన్ మే 19 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డీఎస్సీలో క్రీడాకారుల కోసం 421 పోస్టులు కోయిటాయించడం శుభపరిణామని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, డీఎస్సీ నందు 421 ఉపాధ్యాయ పోస్టులు క్రీడాకోటాలో ఇవ్వడం అనేది రాష్ట్ర చరిత్రలో మరచిపోలేని ఘట్టంమని అన్నారు. జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలన్న, ఆఫ్రో ఏసియన్ గేమ్స్ నిర్వహించాలన్న, క్రీడా స్టేడియాలు నిర్మించాలన్న, డీఎస్సీలో పిఈటి పోస్టులు అధికంగా కేటాయించాలన్న, క్రీడాకారులకు క్యాష్ అవార్డు, స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు ఇవ్వాలన్న ఈ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారులకు ఇలాంటి ప్రోత్సాహకాలు కల్పించడం వలన యువత పెద్ద సంఖ్యలో క్రీడల వైపు మొగ్గుచూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కంటున్న కలలు నిజము చేసే దానికి అవకాశం ఉంటుంది అని చెప్పారు.

# ఎస్ఐగా జె.నరసింహా రెడ్డి

వీరబల్లి, మే19, ప్రభాతవార్త:

వీరబల్లి ఎస్ఐగా జె.నరసింహా రెడ్డి సోమవారం వీరబల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన అన్నమయ్య సైబర్ క్రైమ్ సెల్ నుంచి బదిలీపై వీరబల్లికి వచ్చారు. ఈయన గతంలో సుండుపల్లి, రాయచోటి ఎస్ఐగా పని చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జె.నరసింహా రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం పనిచేస్తానని, అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు.

# శాశ్వత అన్నదానమునకు లక్ష విరాళం



చాపాడు మే 19. ప్రభాతవార్త

శైవ క్షేత్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రం, కాలజ్ఞాన వేత్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్టించిన ప్రసిద్ధ ఆలయం, కొలిచే భక్తుల కొంగు బంగారంగా వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామికి అర్చకులు ప్రతి సోమవారం అభిషేకాలు పూజలు నిర్వహిస్తుంటారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతారు. అన్న ప్రసాద వితరణలో భాగంగా చాపాడు గ్రామానికి చెందిన బత్తల కుళ్లాయి వీరి ధర్మపత్ని బత్తల సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన వితరణకు గాను లక్ష రూపాయలు విరాళాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులకు అందజేసినట్లు దాతలు తెలిపారు. వచ్చిన మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ చేసినట్లు కమిటీ వారు తెలిపారు. అలాగే ప్రతి సోమవారం జరిగే అన్నప్రసాద వితరణకు దాతలు సహకరించాలని వారు కోరారు.

# ఎమ్మెల్యే షాజహాన్ భాషా విస్తృత పర్యటన

రామసముద్రం మే 19 ప్రభాతవార్త

మండలంలో సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ భాషా విస్తృత పర్యటన చేసారు. మొదట మండలంలోని నరసాపురం గ్రామంలోనీ ఈశ్వరప్పకు సిఎం సహాయనిది కింద 42వేలు రూపాయలు ,ఎర్రబోయుని పల్లె గ్రామస్థుడు మునియప్ప కు 60 వేలు అందజేశారు.మండల కేంద్రంలోని బజారు వీధిలో ఆర్య వైశ్య కమిటీ భవనానికి ఏంపి నిధుల నుంచి 15 లక్షల రూపాయల తో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసారు.అనంతరం స్థానిక జనార్ధన స్వామి ఆలయం ప్రక్కన ఉచిత తాగునీటి కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే నాబార్డ్ సాయంతో. రైతులకు రాయితీపై ఇచ్చే పశుదాణా ను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, బద్రినాథ్ శెట్టి, మదు సూదన్ శెట్టి,పెద్ది రెడ్డి,కాంట్రాక్టర్ రెడ్డె ప్పరెడ్డి,స్థానికం రాజేష్, రూపేష్ రెడ్డి,రెడ్డి వారి ప్రదీప్ రెడ్డి,మహేష్ రెడ్డి శివారెడ్డి,రమేష్,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు శెట్టి, జయ కుమార్, చిన్ని, నాగభూషణం, గబ్బురి సుదర్శన్ బాబు, దినేష్, సుబ్రహ్మణ్యం శెట్టి.ఆర్య వైశ్య సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

మైదుకూరు అర్బన్ సీఐ కె.రమణారెడ్డి,



మైదుకూరు, మే 19, ప్రభాతవార్త:

పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల సర్కిల్,మార్కెట్,బద్వేల్ రోడ్డు నందు టూవీలర్ వాహనదారులకు ప్రమాదాలపై అర్బన్ సిఐ కె.రమణారెడ్డి పలువురికి అవగాహన కల్పించారు. అంతేకాకుండా మైనర్ విద్యార్థులు వెళుతున్న వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. హెల్మెట్, త్రిబుల్ రైడింగ్, మైనర్ విద్యార్థులు రూల్స్ అతిక్రమించిన వారికి ఫైన్‌లు వేశారు. విద్యార్థుల తల్లి దండ్రులు వేసవి సెలవులు దృశ్య పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా రహదారిపై తోపుడు బండ్లు, వాహనాలు, షాపు బోర్డులు, ఎక్కడపడితే అక్కడ రహదారిపై పెట్టకూడదని పెట్టినచో కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రికి పీహెచ్ డీ ప్రధానం

కురబలకోట మే 19 ప్రభాతవార్త



అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈరపనేని గాయత్రికి తమిళనాడులోని వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వేలూరు యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. (డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ స్కిన్ క్యాన్సర్ క్లాసిఫికేషన్ ఫ్రేంవర్క్ యూసింగ్ బయో ఇన్ స్పైయిర్డ్ మెథడ్స్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్) పై అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఎల్ ఆర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన అన్నారు. ఈ.గాయత్రి ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేసారు.

# మహానాడు కార్యక్రమంతో మారనున్న రాయలసీమ రూపురేఖలు

కడప గడ్డపై జరగనున్న పసుపు సైనికుల సంబరాలకు తరలిరండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు మే 19 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ టిడిపి శ్రేణులతో మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటిసారి కడప గడ్డపై నిర్వహిస్తున్న మహానాడుతో రాయలసీమలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, చరిత్రలో నిలిచిపోయేలా పసుపు పండగ జరగనుందని అన్నారు. రాయలసీమను పీడిస్తున్న నిరుద్యోగ భూతాన్ని సమూలంగా అంతం చేసి, రాయలసీమలో హార్టికల్చర్, పరిశ్రమలు, డైరీలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు కడప వేదికగా జరిగే మహానాడుతో రాయలసీమ రూపురేఖలు మారనున్నాయని, పసుపు సైనికుల అంబరాన్నిఅంటే సంబరాల కార్యక్రమానికి నియోజవర్గంలోని 6 మండలాల పరిధి నుంచి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సుండుపల్లె, మే 19, ప్రభాతవార్త:

సుండుపల్లి సానిపాయి రహదారిలో కృష్ణారెడ్డి చెరువు సమీపంలో ద్విచక్ర వాహనం మరియు లగేజ్ టెంపో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాయవరం గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు మహమ్మద్ (27) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని అన్న రాయవరం గ్రామ సర్పంచ్ షరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

# ఉపాధ్యాయుల మహా ధర్నా

వేంపల్లి:మే 19(ప్రభాత వార్త)

రాష్ట్ర విద్యాశాఖ సంస్కరణల పేరిట అస్తవ్యస్త నిర్ణయాలతో పాఠశాల విద్యను తిరోగమనంలోకి నెడుతున్నది. పర్యవసనంగా పదివేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయి. గత ప్రభుత్వం పాఠశాల విద్యను ఏడు రకాల పాఠశాలలుగా మారిస్తే ఈ ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలుగా మార్చి పాఠశాల విద్యను నీరుగారుస్తున్నది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధికారులతో మరియు మంత్రి గారితో జరిపిన ప్రతి చర్చల సందర్భంగా ఈ నిర్ణయాలను వ్యతిరేకించి ఎన్నో సూచనలు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీనిని తీవ్రంగా నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నిర్ణయం మేరకు ఈనెల 21 తేదీన అనగా బుధవారం నాడు ఉదయం 8 గంటలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు మహా ధర్నా చేపట్టనున్నారు కావున జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ విరివిగా పాల్గొని ఉపాధ్యాయుల ఐక్యమత్యాన్ని చాటాలని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్, జిల్లా అధ్యక్షులు ఎస్.నజీర్ భాష మరియు జిల్లా కార్యదర్శి ఎస్.అబ్బాస్ అలీ గార్లు తెలియజేసినారు.



# సబ్ ఇన్స్పెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన కూటమిన్ నేతలు

పెద్దమండెం మే 19 ప్రభాతవార్త

మండలానికి కొత్తగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లకు కూటమి నేతలు సుమన్ బీటెక్ చంద్రారెడ్డి రెడ్డి భాష జనసేన నాయకులు బిజెపి టిడిపి టిడిపి నాయకులు శాలువా కప్పి పూల హారం వేసి శుభాకాంక్షలు తెలిపారు మండలంలో నీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమకు తాము పరిచయం చేసుకున్నారు అలాగే మండలంలోని పరిస్థితులను సమస్యలను పరిష్కరించాల్సిందిగా తమ వంతు కృషి చేయాలని కోరారు.

# గోపవరంలో ప్రజాస్వామ్యం గెలిచింది

ప్రొద్దుటూరు మే 19 ప్రభాతవార్త

నియోజకవర్గ గోపవరం పంచాయతీ లో జరిగిన ఎన్నికలలో ప్రజాస్వామ్యం గెలిచిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం తన నివాసంలో గోపవరం ఉప సర్పంచిగా ఎన్నికైన వైసీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి ని ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోపవరం పంచాయితీ ఉపసర్పంచ్ ఎన్నిక విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి శాంతియుత వాతావరణంలో ఎన్నిక జరగటానికి సహకరించిన ఎన్నికల అధికారులకు, పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా గోపవరం పంచాయితీ ఉపసర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించటానికి తమ పూర్తి మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ప్రలోభాలకు లొంగకుండా ఇంతటి గొప్ప విజయానికి సహకరించిన గోపవరం వైయస్ఆర్సీపీ వార్డు సభ్యులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికలలో పూర్తిగా ప్రజాస్వామ్యం గెలిచిందనడానికి ఉపసర్పంచ్ ఎన్నిక నిదర్శనం అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 14 వార్డు సభ్యులు ఉండగా అధికార టిడిపికి 6 మంది కావడంతో మెజారిటీ సభ్యులు ఉన్న వైసీపీకి ఉపసర్పంచ్ పీఠం దక్కింది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంతో గోపవరం లో ప్రజాస్వామ్యం గెలిచినట్లయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, గోపవరం సర్పంచ్ మోష, వార్డ్ మెంబర్స్, వైసీపీ నాయకులు నల్లదేసి జంగమయ్య మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈ నెల 22న ప్రారంభం కానున్న హనుమజ్జయంతి వేడుకలు

: హనుమజ్జయంతికి ముస్తాబవుతున్న ఆలయాలు : పలువురి దాతల సహకారంతో హనుమాన్ జయంతి వేడుకలు

బద్వేలు అర్బన్,మే19, ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయస్వామి ఆలయంలో ఈనెల 21,22 వతేదిలలో రెండు రోజుల పాటు హనుమజ్జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిచడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ మరియు పలువురు కమిటి సభ్యులు తెలిపారు. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని బద్వేలు ప్రాంతంలో బైపాస్ అభయాంజనేయస్వామి, ప్రసన్నాంజనేయస్వామి మరియు పోరుమామిళ్ల రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయాలలో 22వ తేది భారీ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ముందస్తుగానే ఆయా కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. కోరిన కోర్కెలు తీర్చే ఆంజనేయస్వామి జయంతిని అనేక చోట్ల భక్తి,శ్రద్దలతో నిర్వహించడం పట్ల పలు ఆలయాలలో ముందస్తు ఏర్పాట్లు చేయనున్నారు. సిద్దవటం రోడ్డులోని అభయాంజనేయస్వామి దేవాలయంలో 21 వతేది సాయంత్రం అభయాంజనేయ స్వామికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలు, పండ్లతో పంచామృత శుక్లోదయ అభిషేకం, అష్టోత్తర కార్యక్రమం అనంతరం 22వ తేది ఉదయం హనుమంతునికి వివిద రకాల ప్రత్యేక పుష్పాలతో అలంకరణ అనంతరం 10 గంటల నుంచి లక్ష్మి గణపతి హోమం, నవగ్రహహోమం, లక్ష్మినారాయణ హోమం, ఆయుష్షుహోమం, లక్ష్మికుబేర హోమం, ఆంజనేయ స్వామికి తమలపాకులతో మన్యుసుక్త హోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి కలదు. అనంతరం మధ్యాహ్నం పలువురు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం కలదు. సాయంత్రం 4 గంటల నుంచి పురవీధులలో ఆంజనేయస్వామి గ్రామోత్సవంలో దర్శనమివ్వనున్నారు. గ్రామోత్సవం వెంట శ్రీ వేంకటేశ్వర ఈవెంట్స్ నంద్యాల ఎస్వీ ప్రసాద్ చే రామదండు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, కావున హనుమజ్జయంతి వేడుకలలో భక్తాదులందరూ విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

### దాతల సహకారంతో....



ఈ నెల 22వ తేదిన జరగబోయే హనుమజ్జయంతి వేడుకలు పలువురు దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుంది. కావున జరగబోయే హనుమాన్ జయంతి వేడుకలలో దాతలు, భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

వల్లంకొండు వెంకటరమణ, ఆలయ నిర్వాహకులు, బద్వేలు



### వేడుకలు జయప్రదం చేయాలి



22వ తేది జరగబోయే హనుమజ్జయంతి వేడుకలలో భక్తాలందరూ విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలి. వైశాఖమాసంలో రాబోవు హనుమజ్జయంతి వేడుకలలో భాగంగా స్వామివారి అభిషేకం, హోమాలలో పాల్గొనడం వలన అనేక శుభ ఫలితాలు సిద్దిస్తాయి. కావున భక్తులందరూ ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలి

నడిగట్ల వీరేశాచార్యులు, ఆలయపూజారి , బద్వేలు

# మహానాడు విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత

పులివెందుల,మే19,ప్రభాత వార్త:

వైయస్సార్ కడప జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తలపై ఉందని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారేడు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని ఇన్చార్జ్ మారేడు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశం నందు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రతి నాయకుడు బాధ్యతగా తీసుకొని మహానాడు కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లి విజయవంతం చేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారపక్షంలోనూ లేకపోతే ప్రతిపక్షంలోనే ఉంటూ బలమైన పార్టీగా తెదేపా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం పేరుతో నందమూరి తారక రామారావు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల అభివృద్ధికి కృషి చేసిందని తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా హైటెక్ సిటీ లాంటి ఐటీ రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. ఇంత బలమైన పార్టీ ఆయన తెలుగుదేశం కడప జిల్లాలో జరుగుతున్న మహానాడుకు ప్రతి కార్యకర్త హాజరై విజయవంతం చేయాలన్నారు. మహానాడు అనంతరం మండలాల వారీగా సమీక్ష నిర్వహిస్తానని అందరికీ అందుబాటులో ఉండి ప్రతి మండలంలోని కార్యకర్తలతో నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈమధ్య జరిగిన సమావేశంలో ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నా నియోజకవర్గ మంగళగిరి ఒకటి పులివెందుల నియోజకవర్గం మరొకటి కాదని రెండు కూడా నా నియోజకవర్గాలేనని వాటి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పులివెందుల నియోజకవర్గం నుంచి మహానాడు కార్యక్రమానికి పది నుంచి 15 వేల వరకు తరలి వెళ్లాలన్నారు. ప్రతి గ్రామానికి వాహనాలు ఏర్పాటు చేస్తానని బాధ్యతగా నాయకులు గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను మహానాడు కార్యక్రమానికి హాజరపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రముఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి

# సుందరయ్య జీవితం ప్రజలకు అంకితం

మదనపల్లి మే 19 ప్రభాతవార్త

సుందరయ్య జీవితం పేద ప్రజలకు అంకితం అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దక్షిణభారత కమ్యూనిస్టు నిర్మాత, తన యావదాస్తిని పేదప్రజల సంక్షేమం కోసం అర్పించి, పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం పెరిగి ఉద్యమానికి సరైన న్యాయం జరగదని తలచి సహచరి లీలమ్మతో కలిసి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్న త్యాగమూర్తులు అని కొనియాడారు. కులవివక్ష ఉండరాదని తన ఇంటిలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి, తనపేరులో నున్న కులాన్ని సూచించే పదాన్ని పక్కన పెట్టి సుందరయ్యగా మారాడని అభివర్ణించాడు. వ్యవసాయ కూలీలశ్రమ దోపిడీ నుండి బయటవేయడానికి వ్యవసాయ కూలి సంఘం నిర్మాణం చేసి పోరాడాడని గుర్తుచేశారు. భూస్వాములు కూలీలకిచ్చే ధాన్యం కొలతల్లో మోసాన్ని ఎండగట్టాడని, తుదకంటా పేదప్రజల పక్షాన నిలిచిన యోధుడు సుందరయ్య అన్నారు. పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లడం, ప్రజాసమస్యల్ని ప్రభావవంతంగా చట్టసభల్లో వినిపించడం చూస్తే ప్రజలపట్ల ఎంత భాద్యతగా పనిచేయాలో అర్థమవుతుందని అన్నారు. నేటి ప్రజాప్రతినిధులందరూ చట్టసభల్లో ఆనాటి సుందరయ్య లాంటి వారి ఉపన్యాసాలను వినాలని సూచించారు. వారి ఆశయాలకు అంకితమై పనిచేయడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ, అశోక్, ప్రసన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి వైభవంగా ఒడిబియ్యం కార్యక్రమం

బద్వేలు అర్బన్ , మే 19 ప్రభాతవార్త :

వైశాఖమాసం సందర్భంగా సోమవారం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మిల ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం వల్లించడం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది. అవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు, సతీమణి దేవి, దేవకి శ్రీనివాసులు సతీమణి పద్మజ , అమర రాంబాబు సతీమణి హరిత, ధారా బాలాజీ, సతీమణి తులసి, దియ్యాల లోకేష్ సతీమణి మాధురి, బెస్తవేముల నాగ మహేష్, సతీమణి ప్రియాంక, సొల్లేటి వెంకటసుబ్బయ్య, సతీమణి సుబ్బరత్నమ్మ, వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశాఖమాసంలో అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం చేపట్టడం వలన ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉంటారన్నారు. ప్రతిరోజు వాసవిమాత అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం నిర్వహించేందుకు పలువురు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజు మరియు పలువురు కమిటి సభ్యులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు నాటిన రెవెన్యూ అధికారులు

'వార్త' కు స్పందన

బద్వేలు, మే 19, ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో సర్వేనెంబరు 958/2 లో కోట్లరూపాయలు విలువ చేసే సుమారు 15 సెంట్లు స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకున్నారు. ఈ విషయమై సోమవారం వార్త దినపత్రికలో 'ప్రభుత్వ స్థలం కబ్జా' శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విధితమే. ఈనేపథ్యంలో ఇందుకు స్పందించిన గోపవరం రెవెన్యూ సిబ్బంది సంబంధిత ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రభుత్వ స్థలాల కబ్జాలలో ఏలాంటి మార్పులేదని, ఇలా ఎన్నో ప్రభుత్వ భూములు కబ్జాకు గరవుతున్నాయే తప్ప ప్రజా అవసరాలకు వినియోగించిన పాపాన పోలేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుని సంబంధిత స్థలాలలో ప్రజా అవసరాలకు ఉపయోగపడే శాశ్వత భవనాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు ఒక్క సెంటు భూమిలేకపోయినా ఆశ్చర్యపోనవసరం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

## పాలకొండ్రాయుడు సమాధి వద్ద నివాళులర్పించిన సుండుపల్లె ఎంపీపీ..



సుండుపల్లి, మే19, ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే, రాజంపేట పార్లమెంట్ మాజీ ఎంపీ, సుగవాసి. పాలకొండ్రాయుడు దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన సుండుపల్లె మండలాధ్యక్షురాలు రాజమ్మ. పారిశ్రామికవేత్త, జబర్దస్త్ నంద్యాల వెంకటరమణ మరియు గ్రానైట్ వ్యాపారవేత్త శుద్ధులయ్య. వీరు మాట్లాడుతూ మా నాయకుడిని కోల్పోవడం చాలా బాధగా గుండెల్ని తొలిచేస్తుందని కన్నీటి పర్యంతర మయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం అధ్యక్షుడు మూడే ఆనంద నాయక్, మరియు కాంట్రాక్టర్ చంద్రగిరి. వెంకటరమణ, రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం ఉపాధ్యక్షుడు జయరాం నాయక్, మరియు వాయల ఒడ్డు బిడికి మూడే మల్లికార్జున నాయక్ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ఆ కుటుంబానికి కలియుగ దైవము శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అన్ని విధాల ఉండాలని వేడుకొన్నారు.

## ఎస్పీన కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



పీలేరు మే 19 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడుని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం ఎస్పీతో పాలకుంట శ్రీనివాసులు సత్యాల రామకృష్ణలు జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి అలసత్వం లేకుండా అట్రాసిటీ కేసుల్లో చార్జిషీట్ లను నిర్ణీత కాలవ్యవధిలో దాఖలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని బాధితులకు స్వతర న్యాయం చేయాలని చర్చించడంతో సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ గారు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ అధికారులకు పలు సూచనలు చేయాలని అడిషనల్ ఎస్పీకి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారని వీరు తెలిపారు.

## కెజిపిజిసెట్ 2కె 25 ఫలితాలు విడుదల

కందుల గ్రూప్ ఆఫ్ ఇన్నిట్యూషన్స్ ( కె యస్ ఆర్ ఎం మేనేజ్మెంట్ స్టడీస్ ) నిర్వహించిన కె జి పి జి సెట్ 2కె 25 ఫలితాలను కళశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి మరియు కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ విడుదల చేశారు .గడిచిన 2023 నుంచి ఈ పరీక్ష నిర్వహిస్తున్నాం అని , ఈ సంవత్సరం 200 పరీక్ష రాయగా 104 మంది అర్హత సాధించారని శుభాకాంక్షలు తెలుపుతూ మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఉచిత విద్య కల్పిస్తున్నాం అని , స్వీయ అవగాహన కలిగి నైపుణ్యాలను పెంచుకోవడానికి మరియు మీ నైపుణ్యాలను అన్వేషించడానికి సమయం కేటాయించాలని , కోరారు. ఏఐసీటీఈ అనుమతి కె. ఎస్. ఆర్. ఎం.( స్వయం ప్రతిపత్తి ) ఇంజనీరింగ్ కళాశాలకు 202526 విద్యా సంవత్సరానికి ఎం బి ఎ పీ జీ కోర్స్ ప్రారంభించేదుకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ( ఏఐసీటీఈ ) నుంచి 120 సీట్లకు అనుమతి లభించినట్లు డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు, మాట్లాడుతూ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పరిశ్రమల అర్థవంతమైన సంబంధాలను నిర్మించుకోవడానికి, ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపడానికి అనుగుణంగా మేనేజ్మెంట్ విద్యను అందించాలనే లక్ష్యంతో అనుమతి పొందమని వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కందుల రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్ , కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి రత్నమ్మ,ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఇన్చార్జి రాయపాటి నాగరాజు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.




## హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు సోమవారం చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ కళాకారుల బృందం ద్వారా వై ఎం ఆర్ కాలనీ సర్కిల్ నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై వీధినాటక రూపంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్/ టి.బి. గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని 1. సురక్షతం కానీ లైంగిక సంబంధాల ద్వారా, 2. కలుషిత సూదులు, సిరంజీల ద్వారా, 3. కలుషిత రక్త మార్పిడి ద్వారా, 4. హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, హెచ్.ఐ.వి 2017 యాక్ట్ గురించి వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు అవగాహన కలిగించారు. హెచ్.ఐ.వి సోకిన వ్యక్తిని వివక్షకు గురిచేయరాదని, హెచ్.ఐ.వి సోకిన ప్రతి వ్యక్తికి ఏ.ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని, హెచ్.ఐ.వి /ఎయిడ్స్ పై సమాచారం, సలహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు కాల్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు అని వీధి నాటక రూపంలో జయ శంకర్ కళాబృందం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ పి. నరేష్ కుమార్, పుల్లయ్య, ఐ సి టి సి కౌన్సిలర్ బాలగంగి రెడ్డి, మరియు సి ఇ ఆర్ డి ఎస్ సిబ్బంది ఓలమ్మ, భాగ్యలక్ష్మీ, సునీత, ఉమా మహేశ్వరి, మరియు పీర్ ఎడ్యుకేటర్స్, పాల్గొన్నారు.


నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

# దృష్టి లోపం వున్నవారు కూడా న్యాయమూర్తులు కావొచ్చు

(అంధుల కోసం సుప్రీం కోర్టు కీలక తీర్పు)

బద్వేలు లీగల్, మే 19 ప్రభాతవార్త :

దృష్టి లోపంతో బాధపడుతూ అంధులుగా వున్న వారిని కూడా న్యాయమూర్తులుగా నియమించవచ్చని సుప్రీం కోర్టు ఓ కీలక తీర్పును వెలువరించింది. వైకల్యం ఆధారంగా ఎవరిని న్యాయ సేవల నుండి మినహాయించలేమని ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంటూ న్యాయ సేవా అవకాశాలను పొందడంలో దివ్యాంగులు ఎటువంటి వివక్షతను ఎదుర్కొనకూడదని హక్కు ఆధారిత విధానం అవసరమని ధర్మాసనం పేర్కొనింది. దృష్టి లోపం అనుభవిస్తున్న అంధులు న్యాయ సేవల నియామక ఎంపిక ప్రక్రియలో పాల్గొనకుండా నిరోధించే మధ్యప్రదేశ్ న్యాయ సేవల నిబంధనలను ధర్మాసనం కొట్టివేసింది. మధ్యప్రదేశ్ న్యాయ సేవలంటే నియామక, సేవా నిబంధనలు 1996 నుండి అమలు చేయబడ్డాయి. మధ్యప్రదేశ్ న్యాయ సేవల నియామకాల నిబంధన–6(ఎ) ప్రకారం దృష్టి లోపం వున్న అభ్యర్థులు న్యాయ వ్యవస్థలో చేరడానికి అనుమతి లేదు. సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ తాజా తీర్పుతో ఈ నిబంధనలను కొట్టివేసింది. న్యాయ వ్యవస్థలోకి అంధుల ప్రవేశాన్ని అడ్డుకుంటున్న మధ్యప్రదేశ్ జ్యుడీషియరీ సర్వీస్ నిబంధనలను ఓ మహిళ 2024 మార్చిలో సుప్రీం కోర్టులో అప్పీలు చేయగా దృష్టి లోపంతో బాధపడుతున్న తన కుమారుడు న్యాయ వ్యవస్థ లోనికి ప్రవేశించాలనుకుంటున్నాడని పేర్కొంటూ మధ్యప్రదేశ్ జ్యుడీషియరీ సర్వీస్ నిబంధనలపై 2024 మార్చి నెలలో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్ర చూడ్‌కు ఓ లేఖ వ్రాసింది. ఆయన ఆ లేఖను పిల్‌గా మార్చి దృష్టి లోపం వున్న అభ్యర్థులను రాష్ట్రంలో న్యాయాధికారులుగా నియమించకుండా నిరోధించే మధ్యప్రదేశ్ న్యాయ సేవల నిబంధనల చెల్లుబాటును పరిశీలించాలని ధర్మాసనం నిర్ణయించి, దృష్టి లోపంతో బాధపడుతూ అంధులుగా వున్న వారిని కూడా న్యాయమూర్తులుగా నియమించవచ్చని ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.

## వెంకటేశ్వర స్వామికి స్నపన తిరుమంజనం

ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త :



స్థానిక పాత మార్కెట్ లో వున్న శ్రీ లలితా దేవి మరియు శ్రీ రతనాల వేంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) మందిరంలో సోమవారం ఆలయ 31 వ వార్షికోత్సవం, శ్రవణ నక్షత్రం సందర్భంగా అమ్మవారికి మరియు స్వామివారికి అభిషేకం (స్నపన తిరుమంజనం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి, అమ్మవారికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, విశేష పూజలు నిర్వహించడంతో పాటు స్నపన తిరుమంజనం నిర్వహించి, సాయంత్రం స్వామివారికి మహిళలచే సామూహికంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

పీలేరు మే 19 ప్రభాతవార్త:

జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వాల చేసిన వాలంటీర్లకు సోమవారం జనసేన పార్టీ అన్ని మండల వాలంటీర్లకి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కలప రవి జనసేన పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయవలసిందిగా జనసేన పార్టీ వాలంటీర్లకు విషయాన్ని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి ముగ్గురు సభ్యులు చేయడం జరిగింది మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ కలికిరి మండల అధ్యక్షుడు రవి వాయల్పాడు మండల అధ్యక్షుడు రెడ్డప్ప కలకడ మండల అధ్యక్షుడు సుదర్శన్ మరియు జనసేన పార్టీ పీలేరు ఉపాధ్యక్షుడు గురు మోహన్ ధనసేకర సుబ్బయ్య కామిశెట్టి సుధాకర్ దూద్ నరేష్ బాలు మహేష్ చిరంజీవి శిక్షావలి తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు పత్రాన్ని కలప రవికి అందజేస్తున్న దృశ్యం





కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, మొలకలచెరువు, బి కొత్తకోట, పెద్దతిప్పసముద్రం రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్ అట్లూరు, వేముల, మైలవరం, కొండాపురం జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 15.05.2025 నుండి 20.05.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086